## బీఆర్ఎస్‌లో చేరిక



బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులను ఆహ్వానిస్తున్న మేకల రాము యాదవ్

నేరేడ్‌మెట్, నవంబర్ 17: గౌతంనగర్ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు సాగర్‌ప్రసాద్, ఓంప్రకాశ్, సంజయ్‌కుమార్, రంజన్ కుమార్, విపిన్‌కుమార్, మనోహర్, భగత్, పప్పు, భగత్, మహుదూర్ భగత్, వికాస్‌కుమార్ తదితరులు శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాముయాదవ్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ఇన్‌చార్జి నరసింహయాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



జాబ్‌మేళాలో పాల్గొన్న విద్యార్థులు

నేరేడ్‌మెట్, నవంబర్ 17: వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్లేస్‌మెంట్ విభాగం,మ్యాజిక్ బస్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా 102మంది విద్యార్థులు ఉద్యోగాల కోసం పేరు నమోదు చేసుకోగా అందులో 45 మందిని ఎంపిక చేసినట్లు ఆ సంస్థ సభ్యులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శైలజ నియామక పత్రాలను అందజేశారు. జాబ్‌మేళా కన్వీనర్ డాక్టర్ జీఎన్ జగన్, మ్యాజిక్ బస్ ఇన్‌చార్జి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



మౌలాలిలో వృద్ధురాలికి బీఆర్ఎస్ కరపత్రాన్ని అందజేస్తున్న మర్రి మమతరెడ్డి -మల్కాజిగిరి, అల్వాల్



నేరేడ్‌మెట్‌లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతున్న మాజీ కార్పొరేటర్ శ్రీదేవిహన్మంతరావు, తదితరులు – నేరేడ్‌మెట్



వెంకటాపురం డివిజన్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్ -మల్కాజిగిరి, అల్వాల్

# ప్రజా సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి
- అల్వాల్, మల్కాజిగిరి, నేరేడ్‌మెట్ డివిజన్లలో ప్రచారం



అల్వాల్ సర్కిల్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, నాయకులు



అల్వాల్‌లో మర్రి రాజశేఖర్‌రెడ్డికి హారతిపట్టి స్వాగతం పలుకుతున్న మహిళా నాయకులు

మల్కాజిగిరి,అల్వాల్, నవంబర్ 17: ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తున్నదని ఆ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్, మల్కాజిగిరి సర్కిళ్లలో ఆయన ప్రచార సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి సిద్ధార్థనగర్‌కు చెందిన 50మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మర్రి రాజశేఖర్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



సిద్ధార్థనగర్‌లో యువకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

ఇంటింటికీ నల్లా కనెక్షన్లు, నిరంతరం విద్యుత్ సరఫరా, ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం చదువులతో పాటు ఉదయం ఆల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మర్రి మమత రెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, పార్టీ సర్కిల్ అధ్యక్షుడు జీతేందర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యురాలు జ్యోతిగౌడ్,



నేరేడ్‌మెట్‌లో మహిళలకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మర్రి మమతరెడ్డి

సురేశ్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి, అమీనుద్దీన్, జేఏసీ వెంకన్న, రాములు, ఆలీబాయ్, కుమారస్వామి, అనిల్ కిశోర్, రాజేశ్‌ఖన్నా, శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పరమేశ్, మల్లేశ్‌గౌడ్, సుధీర్, వీఎస్ రాజు, చంద్రశేఖర్, మోసిన్, సంపత్, అనిల్, నిర్మలరెడ్డి, వీణ,అమృత, రమ్య, సంధ్య, సరిత అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం..**

నేరేడ్‌మెట్ : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఆ పార్టీ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్ డివిజన్‌లోని మజీద్, సాయిబాబా దేవాలయాలని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మతాలు, కులాలను సమానంగా గౌరవిస్తున్నదన్నారు. సంక్షేమ పథకాల అమలుతో బీఆర్ఎస్ హాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. తాను



నేరేడ్‌మెట్ మసీదులో ప్రార్థనలు చేసిన రాజశేఖర్‌రెడ్డి

గెలిస్తే మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేశ్, జీకే హన్మంతరావు, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.



అల్వాల్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

# బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- పార్టీ మల్కాజిగిరి ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి





ఉత్తమ్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆర్. జితేందర్‌రెడ్డి, కుట్టుమిషన్ కుడుతూ ప్రచారం చేస్తున్న ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్‌రెడ్డి



యాప్రాల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మర్రి లక్ష్మారెడ్డి తదితరులు

నేరేడ్‌మెట్, నవంబర్ 17: బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని ఆ పార్టీ మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గౌతంనగర్, నేరేడ్‌మెట్, వినాయకనగర్ డివిజన్లలో స్థానిక కార్పొరేటర్ మీన, మాజీ కార్పొరేటర్ శ్రీదేవి హన్మంతరావు కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. మల్కాజిగిరి చికెన్‌షాపు ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గౌతంనగర్ డివిజన్ మిర్జాలగూడ నుంచి మాల్కాజిగిరి వరకు చికెన్‌షాపులలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఓటు వేయాలని దుకాణదారులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. తెలంగాణను మరింత అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట తప్పరని, మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో చీకటే మిగులుతుందన్నారు. మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని చెప్పారు.

కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేశ్, మాజీ కార్పొరేటర్ శ్రీదేవీహన్మంతరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోనగిరి సురేష్‌యాదవ్, వెంకటేశ్, రాజు, విజయ్, యాప్రాల్ శ్రీనివాస్ రెడ్డి, నరేశ్, తిరుపతిరెడ్డి, ఖాసీంబాయ్, కన్న, శ్యాంబాయ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



మిర్జాలగూడలో చికెన్ షాపుల్లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మురుగేశ్, తదితరులు